# Professor Amita Aggarwal  takes charge as AIIMS Bibinagar Executive Director

## నమస్తే తెలంగాణ

### బాధ్యతలు స్వీకరించిన ఎయిమ్స్ డైరెక్టర్



బాధ్యతలు స్వీకరిస్తున్న అమితాఅగర్వాల్

బీబీనగర్, అక్టోబర్ 23 : బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్‌గా అమితా అగర్వాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ డైరెక్టర్‌గా పనిచేసిన వికాస్ భాటియా బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో అమితా అగర్వాల్ పూర్తి స్థాయి డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. నూతన డైరెక్టర్ అమితా అగర్వాల్‌కు ఎయిమ్స్ అధ్యాపకులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిమ్స్ అభివృద్ధితో పాటు విద్య, ఆరోగ్య సంరక్షణ విషయంలో సంస్థాగతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం ఎయిమ్స్ వైద్యులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో ఎయి మ్స్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

24/10/2025 | Yadadri | Page : 1
Source : https://epaper.ntnews.com/

---

## ఈనాడు

epaper.eenadu.net

### ఎయిమ్స్ అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దాం



ఎయిమ్స్ నూతన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ అమిత అగర్వాల్‌ను సన్మానిస్తున్న మెడికల్ సూపరింటెండెంట్ మహేశ్వర్‌రెడ్డి లక్కిరెడ్డి, బిపిన్ వర్గీస్, రాహుల్ నారంగ్, డాక్టర్లు

బీబీనగర్, న్యూస్‌టుడే: బీబీనగర్ ఎయిమ్స్ అభివృద్ధికి, నూతన ఆవిష్కరణలకు కలిసికట్టుగా పనిచేద్దామని నూతన కార్యనిర్వాహక సంచాలకులు ప్రొఫెసర్ అమిత అగర్వాల్ పిలుపునిచ్చారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఆమె గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె అధ్యాపకులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రత్యక్ష అవగాహన కోసం తాను ప్రతి విభాగాన్ని స్వయంగా పరిశీలించి అక్కడి కార్యకలాపాలు, వారి అవసరాలను తెలుసుకుంటానన్నారు. బీబీనగర్ ఎయిమ్స్ సమగ్రాభివృద్ధి, విద్యా పురోగతి కోసం వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌ను రూపొందించేందుకు వీలుగా తన సందర్శన దోహదపడుతుందని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన ఆమెకు సంస్థలోని అధ్యాపకులు, సిబ్బంది స్వాగతం పలికారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ మహేశ్వర్‌రెడ్డి లక్కిరెడ్డి, బిపిన్ వర్గీస్, రాహుల్ నారంగ్, చిన్న పిల్లల వైద్య నిపుణుడు శశాంక్‌పాండా, డాక్టర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

Date : 24/10/2025 EditionName : TELANGANA( YADADRI BHUVANAGIRI ) PageNo : 02

---

The Hans India

# Prof Amita Aggarwal takes charge as AIIMS Bibinagar ED

Hans news service
Bibinagar



PROFESSOR Amita Aggarwal assumed charge as Executive Director of AIIMS Bibinagar, Hyderabad, on Thursday. The faculty and staff of the institute extended welcome to her and expressed confidence that her leadership would accelerate the institute's development.

In her interaction with the faculty, Prof Aggarwal articulated her commitment to fostering a culture of teamwork, innovation, and institutional growth. She announced that she would visit every department to gain first-hand insight into their ongoing activities and requirements, and to chart a strategic roadmap for cohesive progress.

24/10/2025 HYDERABAD Pg 07

ABN ఆంధ్రజ్యోతి

# బీబీనగర్ ఎయిమ్స్ ఈడీగా ప్రొఫెసర్ అమితఅగర్వాల్



బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రొఫెసర్ అమితఅగర్వాల్

యాదాద్రి, అక్టోబరు 23 (ఆంధ్రజ్యోతి): యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా(ఈడీ) ప్రొఫెసర్ అమిత అగర్వాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం లక్నోలోని సంజయ్‌గాంధీ పోస్ట్‌గ్రాడ్యుయేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎస్‌జీపీజీఐ) నుంచి ఆమె బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిమ్స్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు వైద్యం అందించడంతో పాటు వైద్య విద్యార్థులకు అనుగుణంగా సంస్థను బలోపేతం చేస్తామన్నారు. ప్రతి విభాగంలో కొనసాగుతున్న కార్యకలాపాలు, అవసరాలపై ప్రత్యక్ష అవగాహన పొందేందుకు ఎయిమ్స్‌లోని అన్ని శాఖలను సందర్శిస్తానని, అన్ని విభాగాలతో సమన్వయంతో వైద్య సేవలు మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు అందరూ కలిసి పనిచేయాలని, తద్వారా సంస్థ బలోపేతం అవుతుందన్నారు. ఎయిమ్స్ పరిధిలో జరుగుతున్న అన్ని కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, ఇందుకోసం ప్రత్యేకంగా రోడ్ మ్యాప్‌ను రూపొందించనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా పలు శాఖల అధిపతులు, సిబ్బంది ఈడీని అభినందించారు.

www.suryaa.com

24 Oct 2025 - Page 7

# ఎయిమ్స్ నూతన డైరెక్టర్‌గా అమితా అగర్వాల్ బాధ్యతల స్వీకరణ



బీబీనగర్,మేజర్,న్యూస్‌: బీబీనగర్ ఎయిమ్స్ నూతన డైరెక్టర్ ప్రొఫెసర్ అమితా అగర్వాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో డైరెక్టర్‌గా పని చేసిన వికాస్ భాటియా ఢిల్లీ ఎయిమ్స్‌కు బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో ఆంధ్రప్రదేశలోని మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్ అహెంతా శాంతాసింగ్‌ను ఇంచార్జీగా నియమించారు.పూర్తి స్థాయి డైరెక్టర్‌గా ప్రొఫెసర్ అమితా అగర్వాల్ నియమితులయ్యారు.నూతన డైరెక్టర్ బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ అమితా అగర్వాల్‌కు ఎయిమ్స్ అధ్యాపకులు,సిబ్బంది ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా డైరెక్టర్ అమితా అగర్వాల్ మాట్లాడుతూ ఎయిమ్స్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని,విద్య,ఆరోగ్య సంరక్షణ నైపుణ్యాన్ని బలోపేతం చేస్తానని తెలిపారు.ఎయిమ్స్‌లోని ప్రతి విభాగాన్ని కొనసాగుతున్న కార్యకలాపాలు, అవసరాలపై ప్రత్యక్ష అవగాహన పొందడానికి వ్యూహాత్మక ప్రణాళికను రూపొందించడానికి తాను వ్యక్తిగతంగా కృషి చేస్తానని తెలిపారు.

సాక్షి

# ఎయిమ్స్ డైరెక్టర్‌గా అమితా అగర్వాల్ బాధ్యతల స్వీకారం



**బీబీనగర్:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లోని ఎయిమ్స్ నూతన డైరెక్టర్‌గా అమితా అగర్వాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు వైద్యులు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఎయిమ్స్ వైద్యాధికారులతో సమావేశమై వైద్య కళాశాల, ఓపీ, ఇన్ పేషెంట్ విభాగాల్లో కొనసాగుతున్న సేవలు, భవనాల నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల విస్తరణకు కృషి చేయాలని వైద్యులను డైరెక్టర్ కోరారు.

24/10/2025 | Hyderabad | Page : 5
Source : https://epaper.sakshi.com/

SHORT TAKES



Prof. Amita Aggarwal assumes charge as executive director of AIIMS Bibinagar on Thursday.

# PROF. AMITA AGGARWAL IS ED, AIIMS BIBINAGAR

P. SRINIVAS | DC
NALGONDA, OCT. 23

Speaking after taking charge as executive director of AIIMS Bibinagar, Prof. Amita Aggarwal said she would work to foster a culture of teamwork, innovation, and institutional growth. She stated that she would personally visit every department to gain first-hand insight into their activities and requirements and to chart a strategic roadmap for cohesive progress and academic advancement at the Bibinagar wing of the All India Institute of Medical Sciences.

The faculty and staff of the institute extended a warm welcome and expressed confidence that her dynamic leadership would accelerate the institute's development and further strengthen its academic and healthcare excellence.